ప్రజాశక్తి
www.prajasakti.com
I



బస్సును పరిశీలించి, విచారిస్తున్న పోలీసులు

తడకమళ్లలో ఆర్‌టిసి బస్సు దహనం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నైట్ హాల్ట్ ఉన్న పల్లెవెలుగు ఆర్‌టిసి బస్సును గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారు. ఈ ఘటన మంగళవారం రాత్రి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో జరిగింది. ఆర్‌టిసి అధికారులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో మంగళవారం రాత్రి పల్లెవెలుగు బస్సును నైట్ హాల్ట్ చేశారు. గురుతెలియని వ్యక్తులు బస్సుకు నిప్పు పెట్టారు. బస్సు సీట్లు, టైర్లు, బాడీ వెనుక భాగం కాలిపోయింది. మిర్యాలగూడ రూరల్ సీఐ పీయన్‌డి.ప్రసాద్, ఎస్‌ఐ లక్ష్మయ్య, ఆర్‌టిసి అధికారులు బస్సును పరిశీలించారు. అదే విధంగా ఆర్‌టిసి ఆర్‌ఎం జాన్‌రెడ్డి, డిఎం రామ్మోహన్ రెడ్డి కూడా బస్సును పరిశీలించారు. సుమారు రూ.20 లక్షల నుంచి 25 లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు చెప్పారు. గ్రామంలో బెల్ట్ షాపుల్లో మద్యం తాగిన యువకుల వివరాలు, ఆకతాయిల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఆరుగురు యువకులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్టు సమాచారం. నల్లగొండ నుంచి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. ఆర్‌టిసి అధికారుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశ్నిస్తే పగబడతారా...?

- మాజీ మంత్రి హరీశ్ రావు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

లైబ్రరీల్లో నిషేధాజ్ఞలతో కూడిన బోర్డుల ఏర్పాటు పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారిందని విమర్శించారు. యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమోలు, లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు విధిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య పాలన అనే ఏడో గ్యారంటీని మరిచి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండిపడ్డారు. గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని విద్యార్థులు, నిరుద్యోగులు నిలదీస్తే ఆంక్షలు విధిస్తారా? అని ప్రశ్నించారు. అక్రమ కేసులు పెడతారా? అని నిలదీశారు. ఇప్పటికైనా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలనీ, వెంటనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

'మహాలక్ష్మి'తో లాభాల్లోకి ఆర్‌టిసి

- త్వరలో కొత్త బస్సులు
- ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి భట్టి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని, మహాలక్ష్మి పథకంతో ఆర్‌టిసి లాభాల్లోకి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఉచిత బస్సుల్లో 200 కోట్ల మంది ప్రయాణం చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విసి ఎండీ సజ్జనార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎంజిబిఎస్ ప్రాంగణంలో బుధవారం ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ.. మునిగిపోతున్న పడవలాంటి సంస్థ ఎందుకు అని అనుకున్న ఆర్‌టిసిని ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో లాభాల్లోకి తెచ్చిందన్నారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన జీరో టికెట్ల రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం ఎప్పటికప్పుడూ ఆర్‌టిసికి చెల్లిస్తోందని చెప్పారు. ఈ పథకంతో ఆర్‌టిసి ఆర్థికంగా బలోపేతమవుతోందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2400 కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేసినట్టు వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితనగరంగా మార్చేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు టిజిఎస్‌ఆర్‌టిసి కసరత్తు చేస్తోందని తెలిపారు. సంస్థలో ఇప్పటికే 11 శాతం ఎలక్ట్రిక్ బస్సులున్నాయని, ఉచిత ప్రయాణమే కాదు.. బస్సులకు మహిళలను తమ ప్రభుత్వం యజమానులను చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని, దీంతో ప్రజా రవాణా వ్యవస్థ మరింతగా ప్రజలకు చేరువ అవుతుందని అన్నారు. ఆర్టీసీకి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీనిచ్చారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్‌టిసి సిబ్బందిని అభినందించారు. మహిళల దైనందిన జీవితంలో మహాలక్ష్మి పథకం భాగమైందన్నారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుతోపాటు ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్టు చెప్పారు. రవాణా సదుపాయం, ఉద్యోగుల సంక్షేమానికి టిజిఎస్‌ఆర్‌టిసి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రతి గ్రామం నుంచి మండలానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి కొత్త రహదారుల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు తమ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకోవడంతోపాటు ఆర్‌టిసికి మేలు జరుగుతోందన్నారు.

టిజిఎస్‌ఆర్‌టిసి ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తుతం 7913 బస్సుల్లో అమలు చేస్తున్నామని, ప్రతి రోజూ సగటున 35 లక్షల మంది మహిళలు రాకపోకలు సాగిస్తున్నారని వివరించారు. ఈ పథకం అమలుకు ముందు ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) 69 శాతం ఉండగా.. ప్రస్తుతం అది 97 శాతానికి పెరిగిందని తెలిపారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్న మహిళలు, విద్యార్థులను, ఈ స్కీమ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది పలువురిని సన్మానించారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి రూ.6680 కోట్ల చెక్కును ప్రభుత్వం తరపున మంత్రులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, రాజశేఖర్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

దేమికలాన్‌లో డయేరియా..?

- వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి



చికిత్స పొందుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతిచెందగా.. మరో పది మంది తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం దేమికలాన్‌లో బుధవారం చోటుచేసుకుంది. కాగా గ్రామంలో నీటి కలుషితంతో డయేరియా ప్రబలినట్టు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన మెట్టు స్వామి (31), కొనేంటి చిన్న భూమయ్య (58) తీవ్రమైన విరేచనాలు, వాంతులతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతిచెందారు. కాగా ఇవే లక్షణాలతో సుమారు పది మంది గ్రామస్తులు ఆస్పత్రి పాలయ్యారు. సమాచారం అందుకున్న కామారెడ్డి డిఎంఅండ్‌హెచ్‌ఒ చంద్రశేఖర్ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. దేమికలాన్ జీపీ భవనంతో పాటు ఎర్రపహడ్ గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. పది మంది చికిత్స పొందుతుండగా.. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో కామారెడ్డి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అయితే గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం, దోమల విజృంభనతో పాటు తాగునీరు కలుషితం కావడంతో డయేరియా ప్రబలినట్టు సమాచారం. గ్రామంలో నీటి శాంపిళ్లు సేకరించి టెస్టు కోసం ల్యాబ్‌కు పంపించారు. కాగా గ్రామస్తులకు అండగా ఉంటామని, వైద్య శిబిరం కొనసాగిస్తామని, ఎవరూ ఆందోళన చెందొద్దని వైద్యాధికారులు సూచించారు. ఎంపిడిఒ సయ్యద్ సాజిత్ ఆలీ, ఎంపిఒ సవితారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ప్రశాంత్, మండల వైద్యాధికారి ఖాసీం గ్రామాన్ని సందర్శించారు.

పారిశ్రామిక వేత్తలకు అండగా ఉంటాం

- యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- పారిశ్రామిక వేత్తల సంఘాల ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు పెట్టే పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో సిఐఐ, ఫిక్కి, ఎఫ్‌టీసిసిఐ తదితర సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. చట్టాలు, నిబంధనల పేరిట ఇబ్బందులు పెట్టమని ఈ సందర్భంగా మంత్రి వారికి హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అండగా ఉండే ఎంఎస్‌ఎంఈ రంగానికి అన్ని రకాల రాయితీలు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గత సర్కార్ లాగా ఏక పక్షంగా వ్యవహరించకుండా అభివృద్ధిలో అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. పారిశ్రామిక రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా మారిందని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రూ.మూడు లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకురావడం ద్వారా దాదాపు లక్ష మందికి ఉపాధి కల్పించామని మంత్రి వివరించారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తుంటే పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరలి పోతున్నాయని బిఆర్‌ఎస్, బిజెపి దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో తామెదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా పలువురు పరిశ్రమల యజమానులు ప్రస్తావించిన అంశాలపై మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించారు. పారిశ్రామిక వేత్తలు లేవనెత్తిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్‌కుమార్, కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రామచంద్రరావు, శేఖర్‌రెడ్డి, జయదేవ్, సుజాత, రమాదేవి, సుధీర్‌రెడ్డి, సునీల్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు గ్రామాలకు నక్షా మ్యాప్‌ల ఖరారు

సర్వేమ్యాప్, భూధార్ అమలుకు ప్రణాళిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ఐదు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా నక్షా మ్యాప్‌లను ఖరారు చేయనున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బిఆర్.అంబేద్కర్ సచివాలయంలో భూముల రీసర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నిజాం కాలం నుంచి రాష్ట్రంలో నక్షాలు లేని 413 గ్రామాల్లో వాటిని ఖరారు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని చెప్పారు. పైలట్ ప్రాజెక్ట్‌గా మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్, జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమ్మనాపల్లి, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగూర్, సంగారెడ్డి జిల్లా వట్‌పట్టి మండలం షాహిద్‌నగర్ గ్రామాల్లో ఏరియల్, ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు.

నేడు ప్రజాప్రతినిధుల కోర్టుకు మంత్రి సీతక్క

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో: కోవిడ్ కాలంలో ఆంక్షలను ధిక్కరించారని నమోదైన కేసులో విచారణ నిమిత్తం హైదరాబాద్‌లో ని నాంపల్లిలో గల ప్రజాప్రతినిధుల కోర్టుకు మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) గురువారం హాజ రుకాను న్నారు. ఇందిరా పార్కు ధర్నాచౌక్ వద్ద పోలీసుల అనుమతి లేకుండా 21 ఏప్రిల్ 2021న ధర్నా నిర్వ హించినట్టు అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమెపైనా, ఎన్‌ఎస్‌యూఐ అప్పటి రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, మరికొంత ఎన్‌ఎస్‌యూఐ నేతలపై ఐపిసి 188,269,270 సెక్షన్ల కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. సీతక్క తరపున హైకోర్టు సీనియర్ న్యాయవాది కృష్ణకుమార్ వాదనలు వినిపించనున్నారు.

సముద్రమార్గాన డ్రగ్స్ దిగుమతి

- దేశవ్యాప్తంగా సరఫరా
- హైదరాబాద్ నగరంలో పట్టుబడిన డ్రగ్స్ ముఠాలు
- వినియోగదారులు, సరఫరాదారుల అరెస్ట్
- రూ.69 లక్షల డ్రగ్స్, గన్ స్వాధీనం



నిందితులను విలేకరుల ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ మాఫియాపై హైదరాబాద్ నార్కొటెక్ ఎన్‌ఫోర్సుమెంట్ (హెచ్‌న్యూ) పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. సముద్రమార్గాన డ్రగ్స్ దిగుమతి చేసుకుని దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్న ఘరానా ముఠా గుట్టురట్టు చేశారు. మూడు ముఠాల్లోని డ్రగ్స్ విక్రయదారులు, సరఫరా దారుల్లో తొమ్మిది మందిని హెచ్‌న్యూ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ పెడ్లర్ల వద్ద తొలిసారి పిస్తోల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో కొకైన్, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న వారున్నారు. రూ.69 లక్షల విలువగల 300 గ్రాముల కొకైన్, 100 గ్రాముల (ఎండీ) మీయాం మీయాం డ్రగ్స్, 12 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో డిజి, హైదరాబాద్ సిపి సివి.ఆనంద్ డ్రగ్స్ ముఠాల వివరాలు వెల్లడించారు.

నగరానికి చెందిన రవి కుమార్ వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకుని వారి నుంచి ముఖ్యమైన సమాచారం సేకరించారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలున్నాయి. అక్కడ ఉన్న ముజఫర్ వాహిద్ షేక్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తోంది. అతడి నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొస్తున్నారు. ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని అరెస్టు చేయడంతో ఈ ముఠా గుట్టు బయటపడింది. 2022లో ప్రేమ్ ఉపాధ్యాయ్ డ్రగ్స్ తీసుకున్నట్టు పోలీసులు గుర్తించారు. ముంబయ్‌కి చెందిన డ్రగ్స్ ముఠాలతో ప్రేమ్‌కు సంబంధాలున్నాయని గుర్తించిన పోలీసులు ఆ కోణంలో విచారించారు. నైజీరియా నుంచి ముజాయిత్ డ్రగ్స్‌ను సముద్ర మార్గాన తెప్పించి సబ్ సప్లయర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. ప్రేమ్ ఉపాధ్యాయ్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి పెద్దఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.

మరో కేసులో రాజస్థాన్‌కు చెందిన జితేందర్‌ను అరెస్టు చేశారు. కొన్నేండ్ల కిందట హైదరాబాద్‌కు వచ్చిన జితేందర్ స్వీట్స్ తయారీ చేసే దుకాణాల్లో పనిచేశాడు. ఆ తర్వాత స్వీట్ షాప్ పెట్టాడు. అందులో నష్టాలు రావడంతో ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. డ్రగ్స్ విక్రయిస్తే సులువుగా డబ్బులు సంపాదించొచ్చని ఆలోచించిన జితేందర్ రాజస్థాన్‌కు చెందిన సురేందర్, హనుమాన్‌తో కలిసి ముఠాగా ఏర్పాడ్డాడు. ఈ ముఠా రూ.75వేలు పెట్టి కంట్రీ మెయిడ్ పిస్తోల్‌ను కొనుగోలు చేసింది. అది పని చేస్తుందో లేదో అని కాటేదాన్‌లో ఒక రౌండ్ బుల్లెట్ ఫైరింగ్ చేశారు.

ప్రేమికురాలు మోసం చేసిందని..

తాను ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందన్న కారణంతో డ్రగ్స్ అలవాటు చేసుకుని.. సరఫరాదారునిగా మారిన నిందితున్ని బొల్లారంలో నార్కొటిక్స్ పోలీసులు అరెస్టు చేశారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న హర్ష తరచూ గోవాకు వెళ్లేవాడు. అక్కడ క్రిస్ అనే డ్రగ్స్ పెడ్లర్‌తో పరిచయం అయింది. అతని నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి సేవించాడు. ఆ తర్వాత డ్రగ్స్ విక్రయించడం మొదలు పెట్టాడు. పక్కా సమాచారంతో పోలీసులు నిందితున్ని అరెస్టు చేశారు. ఇదిలావుండగా వీసా గడువు ముగిసినా నగరంలో నివాసముంటున్న ఇద్దరు నైజీరియన్లను డిపోర్టు చేశారు. ఈ సమావేశంలో డిసిపి వైవీఎస్ సుదీంద్ర, ఇన్‌స్పెక్టర్లు బాలస్వామీ, డ్యానియేల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలిసెట్ ధ్రువపత్రాల పరిశీలన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో: రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 28న పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్‌లో సీట్లను కేటాయిస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం https://tgpolycet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE : PRODDATUR
E.P.No. 38/2024
O.S.No. 502/2018

Gali Rama Krishna Reddy, S/o Lingareddy, Hindu age 60 years, Cultivation, D.No.3/660, YMR Colony, Proddatur, 9849313326.
...Petitioner/D.Hr.
Vs
Beeram Janardhana Reddy, S/o Venkata Rami Reddy, Hindu, age 44 years, D.No.LIG 965, Pent house, IIIrd Phase, KPHB Colony, Kukatpalli, Hyderabad City.
...Respondent/J.Dr.

RULE 54 NOTICE

పై నెంబరు E.P.ని E.P. షెడ్యూలు దాఖల ఆస్థిని జప్తి చేయకోరి J.Dr. అయిన నీ పైన దాఖలు చేసివున్నారు. అట్టి E.P. నందు నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 21.08.2025వ తేదీన ఉ॥ 10.30 గం॥లకు స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ పై కోర్టు యందు హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేది:21.08.2025.
//By Order of the Court//
ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 5వ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 172/2023, O.S. 585/2023
Between:
పెరుమాళ్ళ వెంకట నరసింహమూర్తి
-పిటీషనరు/ వాది
AND
పెరుమాళ్ళు పర్వతవర్ధిని, W/o. వెంకట రామకృష్ణయ్య, వ్యవసాయం, C/o. పి.వి.ఆర్. కృష్ణకుమార్, ఫ్లాట్ నెం. 202, ప్లాట్ నెం. 86 - 88, కాకతీయ హైట్స్, (Landmark: Adjascent to duplex houses), Mithila Nagar, Pragathi Nagar, Hyderabad - 500090.
-రెస్పాండెంటు/ ప్రతివాది
పేపరు ప్రకటన
పై నెంబరు దావా గ్రంథములోను మరియు I.A. గ్రంథములోను మీకు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారాను సమన్లు పంపినను తీసుకొనక అదే అడ్రసులో ఉండి కాలయాపన చేయుచున్నందున సదరు కోర్టు వద్ద ది. 06-8-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును అని యిందుమూలముగా తెలియపర్చడమైనది.
జి.వి.వి.సత్యనారాయణ
వాది/పిటీషనరు తరపు అడ్వకేటు
రాజమండ్రి రాజమండ్రి
01-7-2025 సెల్: 9441814314

మహారాజశ్రీ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) న్యాయస్థానం టెక్కలి
I.A No 522/2022 In O.S NO 105/2019
దిగు వారి మధ్యన
బొబ్బిలి రమణమ్మ ....పిటిషనర్/వాది
ఆగూరు రేవతి ....ప్రతివాది
TO
ఆగూరు రేవతి W/o నరసింహారావు
R/o House No 5-11-223/2 వెంకటేశ్వర కాలనీ, మౌలాలి,మల్కాజ్గిరి,హైదరాబాద్–500040.
పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్ వాది మీపై వేసియున్నారనియు, వాది ఇదివరకు మీపై పార్టీషన్ దావాలో పై తెలిపిన శ్రీకోర్టు వారు నుండి డిగ్రీ జడ్జిమెంట్ పొంది యున్నారనియు వాది మీపై శ్రీ కోర్టు వారు ఎదుట ఫైనల్ డిక్రీ పిటిషన్ వేసి యున్నారనియు అందులో అడ్వకేట్ కమిషన్ వారి యొక్క రిపోర్ట్ వేసి యున్నారనియు, దఫదపాలు గా వారు ఇచ్చిన అడ్రస్ కోర్టు నోటీసులు పంపించినప్పటికీ తీసుకోకుండా తప్పించుకుంటున్నారనియు ఇందు మూలముగా శ్రీ మహారాజ టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారము ప్రత్యన్యాయం మార్గముగా ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తేది 01.08.2025 ఉదయం 10:30 గంటలకు మీరు గాని మీ న్యాయవాది గాని హాజరు కాగలరని లేని పరోక్షంగా పై నెంబరు ఫైనల్ డిగ్రా పిటిషన్ తీర్పునందించ ధీరునియు ఇందుమూలంగా తెలియజేయడం మైనది
కోర్టు ఉత్తర్వులు మేరకు
పీ.వైరుంఠరావు
న్యాయవాది టెక్కలి
శ్రీకాకుళం ఆంధ్రప్రదేశ్

IN THE COURT OF THE XV ADDL CITY CIVIL AND SESSIONS JUDGE AT BANGALORE (CCH-03)
OS No. 7566 of 2023

1. Sri. Ravindra .R, Aged about 47 years, S/o. Sri Ramachandrappa .H, Residing at, No. 212/C, 12th A Cross, Yelahanka New Town, Yelahanka, Bengaluru-560064. 2. Smt. Veena R, Aged about 44 years, D/o. Ramachandrappa H, W/o BimalenduSukla, Residing at C/o. BimalenduSukla, Flat No.10, 1st Floor, Building 60, The Gardens, Jebel Ali, Dubai United Arab Emirates, Represented by her GPA Holder Sri. Ravindra .R, Aged about 47 years, S/o. Sri. Ramachandrappa.H, Residing at, No. 212/C, 12th A Cross, Yelahanka New Town Yelahanka, Bengaluru-560064 ... PLAINTIFFS
AND: Mr. Chandrashekar and others ...DEFENDANTS

NOTICE/SUMMONS TO THE DEFENDANT

To, Smt. Umadevi .N, D/o. Late GV Nagireddy, W/o. K. Ramanjaneyalu, Residing at No. 11-13/A, American Township, Near RCI Road, Mallapur, Balapur, K.V. Rangareddy, Telangana-560 005.

Whereas the above named plaintiffs have instituted a suit against you for Partition of the suit schedule property and for other reliefs.

You are hereby summoned to appear before this court on 20-08-2025 at 11:00 A.M in person or through advocate or pleader to answer the questions to the same failing which the suit will be heard and determined as exparte.

SCHEDULE PROPERTY

All that piece and parcel of the corner site bearing No. 716, Sector-A, 3rd Stage, Yelahanka Upanagara, Bangalore - 560 064, measuring East to West 1100+13.00/2 mtrs North to South 18.30 mtrs, admeasuring 219.60, bounded on the
East by : House Site No. 717,
West by : Public Road,
North by : Public Road,
South by : House Site No. 715

Given under my hand and seal of this court on 16-07-2025.

By order of the court, Senior Sheristedar, City Civil Court at Bangalore.

Ms. SUNITHA .H. SINGH and Mr. BALAJI PRASAD .H, Advocates
No.45, 2nd Main, Kempanna Brothers Layout, Palace Guttahalli, Bangalore - 560 020.
Mob: 98455 19285/ 9886826848

BEFORE THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-8)
M.V.C. No. 6139/2024
PETITIONER: Sri.M.Chalapathi
-V/s-
RESPONDENTS: Sri. P. Sathish & another

NOTICE TO RESPONDENT No. 1

To, Sri. P. Sathish, S/o. P. Venkatramana, Major, R/o. H.No. 12-2-828/C Kanthi Nagar Amba Theatre, Hyderbad city, Telangana state-500081.

WHEREAS, the petitioner has instituted the above petition against you claiming compensation of Rs. 40,00,000/- for the personal injuries sustained by him in a road traffic accident occurred on 19-5-2024 at about 12-30 noon, Opposite to HP petrol bunk, on Piler-Rayachoty road, Kalakada, Mandal, Annamayya dist, Andhra Pradesh, with your Car Beg. Reg. No. AP-28-BL-4437. You are hereby summon to appear in this court in person or by a pleader on 02-09-2025 at 11:00 A.M to answer the same, failing which the above petition will be disposed off exparte.

Given under my hand and seal of this court on 22 -07-2025

By order of the court, Assistant Registrar, court of Small Causes, Bangalore.

Sri. T.V. RAMESH, Advocate
'AMMA', 3rd Cross, Adarshanagar,
Malur-563130. Kolar Dist., Karnataka.

IN THE COURT OF THE II. ADDL. CIVIL JUDGE & JMFC, AT DEVANAHALLI
CRL. MISC. No. 294/2025

BETWEEN: Smt. Mattathamal Setulakshmi & others ...Petitioners
AND: The Tahasildar, Devanahalli Taluk & others ...Respondents

PUBLIC NOTICE

I, the undersigned Counsel appearing on behalf of my clients Smt. Mattathamal Setulakshmi & others have filed petition for issuance of Death Certificate of Rangaraja Bhattrachar S/o late Venkata Bhattrachar who died on 19-11-1985, at Bhattrenahalli Village, Vijayapura Hobli, Devanahalli Taluk, Bengaluru Rural District. If any of the parties have objections or claims, may dispute regarding the same or any other interested person/s could appear before the Hon'ble II Addl. Civil Judge & JMFC, at Devanahalli on the next date of hearing i.e., on 02-09-2025 at 11.00 AM. in C.Mis. No. 294/2025.

Given under my hand and seal of the Court on this 16/07/2025

By order of the Hon'ble Court, Chief Ministerial Officer, Civil Judge & JMFC Court, Devanahalli

Advocate for Petitioners:
Santhosh Kumar .G
B.L. Sanjay
No.26/2, Sri. Krishna Building Avenue Road, Bengaluru- 560 002.

IN THE COURT OF THE III ADDITIONAL PRINCIPAL JUDGE FAMILY COURT AT BENGALURU
M.C. No. 2629/2024

BETWEEN: Nallabathini Krishnareddy, S/o Nallabattina Reddappa Reddy, R/at No. Chellakere Extension, Near Rubbels Drinking Water Kalayanagar, Bengaluru North, Bengaluru-560 043. ... PETITIONER
AND: Lavudya Rama Devi ... RESPONDENT

NOTICE TO THE RESPONDENT

Lavudya Rama Devi, W/o Krishna Reddy, No. 1-113, Jillelgadda, Ummapur, Husnabad, Mirzapur, Karimnagar, Telangana-505466

Whereas the above name petitioner has filed the petition under section 13(1)(i-a)(i-b) of Hindu Marriage Act to pass a Judgement and Decree of Divorce by dissolving the marriage that took place between the petitioner and the respondent on 15-6-2013 at Arya Samaj, Vedic Prardhana Alayam, No. 7-1-268/2, Opp. Yellamma Temple, Balkampet, Hyderabad-500 016 and other reliefs. Hence, you are hereby summoned to appear before this Hon'ble court by in person or by pleader on 30-10-2025 at 11:00 A.M. to answer the same, failing which the petition will be heard and disposed of exparte.

Given under my hand and seal of the court on this 22/07/2025

By order of the Court, Senior Sheristedar, Family Court, Bengaluru

Advocate for Petitioner
KIRAN KUMAR .H
M/s KESVY & Co
No. 7/3, E-Block, Unity Building, J.C. Road, Bengaluru-560 002

IN THE COURT OF THE II. ADDL. CIVIL JUDGE & JMFC, AT DEVANAHALLI
CRL. MISC. No. 297/2025

BETWEEN: Smt. Mattathamal Setulakshmi & others ...Petitioners
AND: The Tahasildar, Devanahalli Taluk & others ...Respondents

PUBLIC NOTICE

I, the undersigned Counsel appearing on behalf of my clients Smt. Mattathamal Setulakshmi & others have filed petition for issuance of Death Certificate of Smt. Nacharamma D/o late Rangaraja Bhattrachar who died on 22-03-2012, at Bhattrenahalli Village, Vijayapura Hobli, Devanahalli Taluk, Bengaluru Rural District. If any of the parties have objections or claims, may dispute regarding the same or any other interested person/s could appear before the Hon'ble II Addl. Civil Judge & JMFC, at Devanahalli on the next date of hearing i.e., on 02-09-2025 at 11.00 AM. in C.Mis. No. 297/2025.

Given under my hand and seal of the Court on this 16/07/2025

By order of the Hon'ble Court, Chief Ministerial Officer, Civil Judge & JMFC Court, Devanahalli

Advocate for Petitioners:
Santhosh Kumar .G
B.L. Sanjay
No.26/2, Sri. Krishna Building Avenue Road, Bengaluru- 560 002.

IN THE COURT OF THE II. ADDL. CIVIL JUDGE & JMFC, AT DEVANAHALLI
CRL. MISC. No. 296/2025

BETWEEN: Smt. Mattathamal Setulakshmi & others ...Petitioners
AND: The Tahasildar, Devanahalli Taluk & others ...Respondents

PUBLIC NOTICE

I, the undersigned Counsel appearing on behalf of my clients Smt. Mattathamal Setulakshmi & others have filed petition for issuance of Death Certificate of Kamalamma W/o late Rangaraja Bhattrachar who died on 12-11-1973, at Bhattrenahalli Village, Vijayapura Hobli, Devanahalli Taluk, Bengaluru Rural District. If any of the parties have objections or claims, may dispute regarding the same or any other interested person/s could appear before the Hon'ble II Addl. Civil Judge & JMFC, at Devanahalli on the next date of hearing i.e., on 02-09-2025 at 11.00 AM. in C.Mis. No. 296/2025.

Given under my hand and seal of the Court on this 16/07/2025

By order of the Hon'ble Court, Chief Ministerial Officer, Civil Judge & JMFC Court, Devanahalli

Advocate for Petitioners:
Santhosh Kumar .G
B.L. Sanjay
No.26/2, Sri. Krishna Building Avenue Road, Bengaluru- 560 002.

IN THE COURT OF THE II. ADDL. CIVIL JUDGE & JMFC, AT DEVANAHALLI
CRL. MISC. No. 295/2025

BETWEEN: Smt. Mattathamal Setulakshmi & others ...Petitioners
AND: The Tahasildar, Devanahalli Taluk & others ...Respondents

PUBLIC NOTICE

I, the undersigned Counsel appearing on behalf of my clients Smt. Mattathamal Setulakshmi & others have filed petition for issuance of Death Certificate of Rukminiyamma D/o late Rangaraja Bhattrachar who died on 20-08-1975, at Bhattrenahalli Village, Vijayapura Hobli, Devanahalli Taluk, Bengaluru Rural District. If any of the parties have objections or claims, may dispute regarding the same or any other interested person/s could appear before the Hon'ble II Addl. Civil Judge & JMFC, at Devanahalli on the next date of hearing i.e., on 02-09-2025 at 11.00 AM. in C.Mis. No. 295/2025.

Given under my hand and seal of the Court on this 16/07/2025

By order of the Hon'ble Court, Chief Ministerial Officer, Civil Judge & JMFC Court, Devanahalli

Advocate for Petitioners:
Santhosh Kumar .G
B.L. Sanjay
No.26/2, Sri. Krishna Building Avenue Road, Bengaluru- 560 002.

విద్యారంగాన్ని గాలికొదిలిన ప్రభుత్వం

- ప్రయివేటు విద్యాసంస్థలకు సర్కారు ప్రోత్సాహం
- ఖాళీ పోస్టుల భర్తీకి విడుదల కాని నోటిఫికేషన్లు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి
- వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్
- సచివాలయం ముట్టడి ఉద్రిక్తం



ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికొదిలేసిందని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు విమర్శించారు. ప్రయివేటు విద్యారంగాన్ని ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ప్రయివేటు విద్యపై ఉన్న ప్రేమ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణకు చట్టాన్ని ఎప్పుడు తెస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లను విడుదల చేయడం లేదని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా సచివాలయ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి సచివాలయం వైపు విద్యార్థి సంఘాల నాయకులు ప్రదర్శనగా వెళ్లారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అడ్డుకున్నారు. ఈ సమయంలో కొంత ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. సచివాలయం వైపు వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకుని దొరికిన వారిని దొరికినట్టుగానే అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అబ్బాయిలు, అమ్మాయిలు అనే తేడా లేకుండా పోలీసులు విద్యార్థులను పిడిగుద్దులు గుద్దుతూ వ్యాన్లలోకి ఎక్కించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజనీకాంత్, కార్యదర్శి టి నాగరాజు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సాయిబోల అనిల్ (పిడిఎస్‌యూ) పొడపంగి నాగరాజు (పిడిఎస్‌యు), గడ్డం నాగార్జున, పల్లె మురళి (ఎఐఎఫ్‌డీఎస్), హకీం నవీద్ (ఎఐఎస్‌బీ), నితీష్ (ఎఐడిఎస్‌ఓ), మనే కుమార్ (ఎఐపిఎస్‌యూ), మొగిలి వెంకటరెడ్డి (పిడిఎస్‌యూ)తోపాటు ఇతర నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులకు నిరసనగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు వారు మాట్లాడారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని పరోక్షంగా అమలు చేస్తున్నదని చెప్పారు. రాష్ట్ర విద్యా రంగాన్ని బిజెపి చేతిలోకి పెట్టే కుట్రలు చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో 2,253 ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేదనీ, 1,500 పైగా పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని విమర్శించారు. 28 వేలకుపైగా పాఠశాలల్లో కంప్యూటర్స్ లేవన్నారు. ఇంగ్లీష్ మీడియం, ఇతర రాష్ట్రాల మాధ్యమాలైన కన్నడ, ఉర్దూ, మలయాళం చదువుతున్న విద్యార్థులకు ఇంకా పాఠ్యపుస్తకాలు అందలేదని విమర్శించారు.

రెండు జతలు యూనిఫారాలు ఇవ్వాల్సి ఉన్నా ప్రభుత్వం ఒక జత మాత్రమే ఇచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వం పాఠశాలల్లో అల్పాహారం పథకాన్ని తీసుకొచ్చిందనీ, దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనానికి పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు ఇవ్వాలని అన్నారు. లైబ్రరీలు, తాగునీరు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, అదనపు గదులకు నిధులను కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో పాఠశాల విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. ఎల్‌కేజీ చదువులకే లక్షల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నాయని చెప్పారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తేవాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో సమయపాలనను మార్చాలని కోరారు. గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని అన్నారు. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్నప్పటికీ సకాలంలో సమీక్షలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం మమత, డి కిరణ్, అశోక్‌రెడ్డి, రమ్య, నాగేందర్, స్టాలిన్, రజినీకాంత్, కైలాస్ (ఎస్ఎఫ్ఐ), చైతన్య, రెహమాన్, అనిల్ కుమార్, హుస్సేన్, అరుణ్, తేజ, నితీష్ (ఏఐఎస్ఎఫ్), హరీష్, నాగరాజు, సాయి, ప్రసాద్, బీమ్ సేన్, సోనీ, నవిత, క్రాంతి, పి మహేష్, శ్రీను, శ్యామ్, గౌతమ్ (పీడీఎస్‌యూ), శ్రీకాంత్, ప్రణయ్, వరుణ్ (ఏఐఎఫ్‌డీఎస్), నాగరాజు, శశాంక్, సిద్దు (ఏఐడిఎస్‌ఓ), సూర్య కిరణ్ (ఏఐఎస్‌బీ), గణేష్, సైదులు, వంశీ, రాజు (పీడీఎస్‌యూ) తదితరులు పాల్గొన్నారు.



సెర్ప్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న వికలాంగులు

జోరువానలోనూ వికలాంగుల పోరు

- సెర్ప్ కార్యాలయం ముందు ధర్నా
- పెన్షన్ రూ.ఆరు వేలకు పెంచాలి : ఎన్‌పిఆర్‌డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వికలాంగుల పెన్షన్ రూ.ఆరు వేలకు పెంచాలని, పెండింగ్ పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో బుధవారం సెర్ప్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. జోరు వాన కురుస్తున్నా లెక్కచేయకుండా.. తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినదించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను వికలాంగులకు కేటాయించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో తీవ్ర వైకల్యం కలిగిన 15,000 మందికిపైగా వికలాంగులు ఉన్నారని, వారు మంచానికే పరిమితం కావడంతో తల్లిదండ్రులు 24 గంటలూ సేవలందిస్తున్నారని తెలిపారు. వారి కోసం ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలని, ఇప్పటికే జరిగిన వెరిఫికేషన్ ప్రక్రియను దృష్టిలో పెట్టుకుని చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా నైబర్ హుడ్ కేంద్రాల్లో పని చేస్తున్న వికలాంగులకు ఇచ్చే వేతనం చాలా తక్కువగా ఉందని, వారి పెన్షన్‌ను రద్దు చేయడం అన్యాయమన్నారు. పెన్షన్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లలో వికలాంగులనే సిసిలుగా నియమించాలన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ.. పెంచిన పెన్షన్ 2024 జనవరి నుంచే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న వికలాంగుల పెన్షన్‌తోపాటు అన్ని రకాల చేయూత పెన్షన్లు మంజూరు చేయాలని, తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు రూ.20,000 ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలని కోరారు. వికలాంగుల ధర్నాతో అధికారులు దిగొచ్చారు. నాయకులతో సెర్ప్ సిఇఒ దివ్య చర్చలు జరిపారు. పెన్షన్ల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, రెండు నెలల్లో పెండింగ్ పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తీవ్ర వైకల్యం కలిగిన వారికి ప్రత్యేక అలవెన్స్ మంజూరు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 40 నైబర్ హుడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, వాటిలో పని చేస్తున్న వారికి వేతనాలు పెంచుతున్నామని హామీ ఇచ్చారు. దాంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, కాషాప్ప, స్వామి, ఉపేందర్, నాగలక్ష్మి, మధుబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రమోహన్, ప్రకాష్, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్, యం.నర్సిములు, పి.చందు, భుజంగారెడ్డి, షాహిన్ బేగం, శేఖర్‌గౌడ్, బాలయ్య, సుల్తాన్ రమేష్, లలిత, బాలకృష్ణ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి ఇద్దరు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కాలనీలో గల మానేరు జలాశయంలో బుధవారం చేపల వేటకు వెళ్లిన ఇద్దరు ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి మృతిచెందారు. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన సయ్యద్ ఫిరోజ్ (55), తన తమ్ముడి కొడుకు సయ్యద్ రిజ్వాన్ (20)తో కలిసి బుధవారం ఉదయం ఎల్ఎండి రిజర్వాయర్‌కు చేపలు పట్టేందుకు వెళ్లారు. చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు రిజ్వాన్ నీళ్లలో పడిపోయి మునిగిపోవడంతో అతడిని కాపాడేందుకు ఫిరోజ్ కూడా నీటిలోకి దిగాడు. ప్రమాదవశాత్తు ఇద్దరూ మునిగిపోయారు. గమనించిన స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. రిజ్వాన్ తండ్రి రజాక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి చికిత్స

- సరోజినీ కంటి ఆస్పత్రిలో సబ్యసాచికి వైద్యం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వాస్పత్రుల్లోనూ మంచి వైద్యం దొరుకుతుంది. ఇటీవల కాలంలో పలువురు ఉన్నతాధికారులు కూడా ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స చేయించుకునేందుకు వస్తున్నారు. ఆ క్రమంలో బుధవారం హైదరాబాద్‌లోని సరోజినీ దేవి కంటి ఆస్పత్రికి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ చికిత్స కోసం వచ్చారు. రాష్ట్రంలోనే అతి పెద్ద ప్రభుత్వ కంటి ఆస్పత్రి సరోజినీ దేవి నేత్ర వైద్యశాల. ఆయన కంటికి వైద్యులు సర్జికల్ ప్రొసీజర్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.మోదినీ మాట్లాడుతూ సబ్యసాచి ఆస్పత్రికి చికిత్స కోసం రావడం సరోజినీ దేవి కంటి ఆస్పత్రి అందిస్తున్న వైద్యంపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రిలో అందుతున్న వైద్యం ఎంత ప్రభావవంతంగా ఉంటుందో తెలుపుతుందన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారిగా ఫుల్ రీఎంబర్స్‌మెంట్‌తో ప్రయివేటు కంటి ఆస్పత్రిలో చికిత్స చేసుకునే సౌకర్యం సబ్యసాచికి ఉంది. అయినప్పటికీ మెరుగైన ఫలితాల కోసం ఆ అధికారి ప్రభుత్వం కంటి ఆస్పత్రిని ఎంచుకున్నారని ఆమె చెప్పారు. చికిత్స అనంతరం సబ్యసాచి మాట్లాడుతూ, తనకు ఇచ్చిన చికిత్స, చూపించిన ఆరోగ్య సంరక్షణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

హెరిటేజ్ ఫుడ్స్ లివో యోగర్ట్ ఆవిష్కరణ



హైదరాబాద్: ప్రముఖ డెయిరీ బ్రాండ్ హెరిటేజ్ ఫుడ్స్ కొత్తగా యువత ఆరోగ్య ఆకాంక్షలకు అనుగుణంగా లివో యోగర్ట్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. దీనిని హైదరాబాద్‌లో హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణి, ఆ సంస్థ సిఇఒ శ్రీదీప్ కేసవన్ విడుదల చేశారు. ఈ నెక్స్ట్-జనరేషన్, ఆన్ ది గో యోగర్ట్ స్నాక్ రుచి, పోషకాహారం, సౌలభ్యాన్ని సమతుల్యం చేస్తూ ఆరోగ్యవంతమైన స్నాకింగ్ ఎంపికను అందిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. నగరంలోని విజేత, రత్నదీప్ రిటైల్ స్టోర్‌లలో తొలుత యోగర్ట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, మామిడి రుచులలో 90గ్రాముల కప్ ధరను రూ.30, క్లాసిక్ వేరియంట్ (చక్కెర లేనిది) రూ.40గా నిర్ణయించింది.

పెద్దల న్యూట్రిషన్ విభాగంలోకి టొరెంటో ఫార్మా

ముంబయి : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ టొరెంట్ ఫార్మా కొత్తగా షెల్కాల్‌ను టోటల్‌ను ఆవిష్కరించడం ద్వారా పెద్దల న్యూట్రిషన్ పౌడర్‌లోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. ఇది విశ్వసనీయ, రుచికరమైన, సైన్స్ ఆధారిత పరిష్కారమని ఆ సంస్థ పేర్కొంది. 200, 400 గ్రాముల్లో లభిస్తుందని తెలిపింది. జీవనశైలిలో మార్పులు, పేలవమైన ఆహారపు అలవాట్లు, పెరుగుతున్న ఒత్తిడి స్థాయిల కారణంగా భారత్ పోషకాహార అంతరాన్ని ఎదుర్కొంటోందని.. తమ ఉత్పాదన పోషక అవసరాలను తీర్చనుందని టొరెంట్ ఫార్మా ఇండియా బిజినెస్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అమల్ కెల్కర్ పేర్కొన్నారు.

ఆక్సిలో ఫిన్‌సర్వ్ 'గ్లోబల్‌ఎడ్' విద్యా రుణాలు

ప్రజాశక్తి - హైదరాబాద్

విదేశాలలో ఉన్నత విద్య కోసం గ్లోబల్‌ఎడ్ అనే సమగ్ర విద్యా రుణాన్ని ప్రవేశపెట్టినట్లు ఆక్సిలో ఫిన్‌సర్వ్ తెలిపింది. ట్యూషన్ ఫీజులు, ప్రయాణం, వసతి, ల్యాప్‌టాప్, అధ్యయన సామగ్రి, జీవన వ్యయాలను కవర్ చేస్తూ విద్యార్థులకు పూర్తి ఆర్థిక పరిష్కారాన్ని అందిస్తుందని ఆక్సిలోన్ ఫిన్‌సర్వ్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ సిబిఒ శ్వేతా గురు తెలిపారు. అర్హులైన వారికి కేవలం 3 రోజుల్లో రుణ మంజూరు చేయనున్నామన్నారు.

లాయిడ్స్ టెక్నాలజీ ఎఐ లీడ్‌గా శిరీష్ నియామకం



హైదరాబాద్ : లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ హైదరాబాద్‌లో శిరీష్ తాటికొండను కొత్త ఎఐ లీడ్‌గా నియమించింది. తద్వారా ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 200 పైగా నిపుణులతో తమ నాయకత్వాన్ని బలోపేతం చేసినట్లు ఆ సంస్థ పేర్కొంది. వాల్‌మార్ట్ గ్లోబల్ టెక్, టార్గెట్ కార్పొరేషన్, ఐబిఎం రీసెర్చ్‌లలో శిరీష్‌కు 20 ఏళ్ల పైగా ఎఐ, మెషిన్ లెర్నింగ్ అనుభవాన్ని కలిగి ఉన్నారని ఆ సంస్థ సిఇఒ శిరీష వోరుగంటి పేర్కొన్నారు. శిరీష్ నియామకం తమ వృద్ధి, వినూత్న ఎఐ అప్లికేషన్‌ల అభివృద్ధిలో కీలక ముందడుగు కానుందన్నారు.

ఆర్టిజన్‌లు.. ఆధునిక బానిసలు

- విద్యుత్‌శాఖలో స్టాండింగ్ ఆర్డర్ పేరిట శ్రమదోపిడీ
- ఒకే సంస్థలో రెండు విరుద్ధ రూల్స్
- ప్రాణాన్ని తెగించి పని చేస్తున్నా గుర్తింపు లేదు
- సబ్‌స్టేషన్‌లలో తీవ్ర పని ఒత్తిడి
- 12 ఏళ్లుగా నియామకాల్లేక ఉన్నవారిపై పనిభారం
- విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని కార్మికుల డిమాండ్



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో బ్రేకర్ ట్రిప్పింగ్ అయినా.. తక్షణం 5-10 నిమిషాల్లో సరిచేయాలి. ఎల్‌సీలు ఇస్తూ.. ప్రతికూల సమయాల్లో కరెంట్ సరఫరా ఆన్/ఆఫ్ చేస్తుండాలి.. ఇలా పనిచేస్తున్న క్రమంలో సబ్‌స్టేషన్‌లలో లింబులు, పీటీలు పేలడం, ఎర్త్ ఫాల్ట్‌ల వల్ల ప్రాణాపాయం సైతం జరిగిన ఘటనలు కోకొల్లలు.. ఇలా తమ ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి పనిచేస్తున్నారు ఆర్టిజన్ కార్మికులు.. కానీ ఆ కార్మికుల గోడును ప్రభుత్వంగానీ, విద్యుత్ సంస్థగానీ పట్టించుకోవడం లేదు. ఒకే సంస్థలో రెండు విరుద్ధ రూల్స్ తీసుకొచ్చి 'స్టాండింగ్ ఆర్డర్స్' పేరుతో తమ శ్రమను దోచుకుంటున్నారన్న ఆవేదన వ్యక్తమవుతోంది. 1946 నాటి బ్రిటిష్ రూల్ ప్రకారం.. ఆర్టిజన్‌లు అంటే బానిసలని.. ఇప్పటికీ అదే యాక్ట్ కింద తమను బానిసలుగానే ట్రీట్ చేస్తున్నారని వాపోతున్నారు. కొత్తగా నియామకాలు చేపట్టి.. అర్హతలు ఉన్న ఆర్టిజన్‌లను కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఆందోళనలు చేపడుతున్న వీరి సమస్యలపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం.

రాష్ట్ర వ్యాప్తంగా 22 ఏండ్ల కిందట ఆర్టిజన్‌లను కాంట్రాక్ట్ ప్రతిపాదికన విధుల్లోకి తీసుకున్నారు. టీజీఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్, జెన్‌కో, ట్రాన్స్‌కోలో మొత్తం 20,645 మంది ఆర్టిజన్ కార్మికులను ఐటీఐ విద్యార్హతతో విధుల్లోకి తీసుకున్నారు. సబ్‌స్టేషన్‌లలో ఆపరేటర్‌గా పని చేస్తూ ఎల్‌సీలు ఇస్తుంటారు. గాలిదుమారం, భారీ వర్షాలు కురిసిన సమయంలో లైన్ ఆన్/ఆఫ్ చేస్తుంటారు. సబ్‌స్టేషన్‌కు పవర్ ఎంత వస్తుంది.. ఎంత వెళ్తుందో గంట గంటకు రీడింగ్ చేస్తూ ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకు ఒక్క సబ్‌స్టేషన్‌కు నలుగురు ఉండాల్సి ఉండగా ఇద్దరితోనే నడిపిస్తున్నారు.

ఒక్క సంస్థ.. రెండు విరుద్ధ రూల్స్

విద్యుత్ సంస్థలో ఐటీఐ విద్యార్హతతో నియామకాలు చేపట్టినా.. రెండు విరుద్ధ రూల్స్‌తో తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆర్టిజన్ కార్మికులు అంటున్నారు. ఏపీఎస్ఈబీ రూల్స్ ప్రకారం.. జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ఎం, ఎల్ఐ, ఎస్‌సీఐ, ఫోర్‌మెన్‌లకు అనేక సౌకర్యాలు ఉన్నాయి. ప్రమాదవశాత్తు చనిపోతే ఆ కుటుంబానికి కోటి రూపాయల వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తూ.. వారి కుటుంబీకులకు కారుణ్య నియామకాల కింద విద్యార్హతను బట్టి జేఎల్ఎం, సబ్ ఏఈ లాంటి పోస్టులు ఇస్తున్నారు. కానీ 'స్టాండింగ్ ఆర్డర్స్' పేరుతో ఆర్టిజన్‌లకు మాత్రం కనీస వేతనాలు మొదలు.. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ లాంటి సౌకర్యాలు ఏమీ లేవని వారు అంటున్నారు. ఈ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోయినా ఎలాంటి ఎక్స్‌గ్రేషియా చెల్లించడం లేదు. పైగా కారుణ్య నియామకాల కింద తమ కుటుంబీకులకు విద్యార్హతతో సంబంధం లేకుండా గ్రేడ్-4 అటెండర్ స్థాయి పోస్టులు ఇస్తున్నట్టు చెబుతున్నారు. ఆదివారాలు, పండుగలకు సెలవులు లేవు. స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం 'ఓటీ' కట్టి ఇవ్వాల్సి ఉందని, లీవ్‌లు తీసుకోకుండా పని చేస్తే ఎన్‌క్యాష్‌మెంట్ కింద బిల్లులు ఇవ్వాల్సి ఉన్నా.. ఏ ఒక్కటీ అమలు చేస్తున్న దాఖలాలు లేవు.

ప్రమాదాల సమయంలో ప్రాణాప్రాయం

ఏదైనా అనుకోని ఘటనలు జరిగి గాయాలపాలైతే కనీసం ఆస్పత్రికి తీసుకెళ్లే దిక్కు లేదు. గతంలో వాచ్‌మెన్‌లు ఉన్నప్పటికీ.. ప్రస్తుతం ఏ సబ్‌స్టేషన్‌లోనూ వాచ్‌మెన్ లేరు. సబ్‌స్టేషన్‌లలో కొన్ని సందర్భాల్లో లింబులు, పీటీలు పేలుపోతుంటాయి. ఇలాంటి సమయాల్లో ప్రమాదాలు జరిగి ఇప్పటి వరకు సుమారు 2000 మంది కార్మికులు చనిపోయినట్టు వారు తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సుమారు 70 కొత్త సబ్‌స్టేషన్‌లు ఏర్పడ్డాయి.

'స్టాండింగ్ ఆర్డర్స్' రద్దు చేయాలి
ఆర్టిజన్స్ నిజామాబాద్ జిల్లా జెఎసి వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లూరి నరేశ్

1946 నాటి స్టాండింగ్ ఆర్డర్స్‌ను రద్దు చేసి ఒకే సంస్థలో ఒకే రూల్ కింద ఏపీఎస్ఈబీని ఇంప్లిమెంట్ చేయాలి. ఆర్టిజన్‌ల విద్యార్హతలను బట్టి కన్వర్షన్ ఉద్యోగోన్నతులు కల్పించాలి. రిక్రూట్‌మెంట్ చేపట్టి శ్రమ దోపిడీ, పని ఒత్తిడి తగ్గించాలి. పనికి తగ్గ వేతనం అమలు చేయాలి. విధుల్లో ఉండగా చనిపోతే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. లేకుంటే మెరుపు సమ్మెకు దిగుతాం.

ఆర్టిజన్ కార్మికుల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు
సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్, ఉద్యోగోన్నతుల సాధన కోసం జరిగే పోరాటానికి సీఐటీయూ పూర్తి మద్దతు తెలియజేస్తుంది. వారు భవిష్యత్‌లో సమ్మెకు వెళ్తే వెన్నంటి ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. విద్యుత్ సంస్థల్లో సమ్మె నిషేధంపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని ఖండిస్తున్నాం. సమ్మె నిషేధించటమంటే కార్మికులు, ఉద్యోగుల హక్కులను కాలరాయడమే.

సాగర్‌కు భారీగా వరద నీరు

- 574 అడుగులకు చేరిన నీటిమట్టం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నాగార్జునసాగర్ జలాశయానికి బుధవారం సాయంత్రం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో సాగర్ జలాశ నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు 1,21967 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకుగాను ప్రస్తుతం 574 అడుగులకు చేరుకుంది. సగటున రోజుకు 11 టిఎంసిల నీరు సాగర్ జలాశయానికి వస్తోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే నాలుగు రోజులలోపే సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు చేరుకుంటుంది. శ్రీశైలం రెండు గేట్లను పది అడుగుల మేరకు ఎత్తి 54,956 క్యూసెక్కులను, కుడి, ఎడమ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 66,827 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ డ్యామ్ అధికారులు అప్రమత్తమయ్యారు. జలాశయం పూర్తి స్థాయికి చేరుకుంటున్న తరుణంలో ఎడమ కాలువకు సాగు నీటిని ఈ నెలలోనే విడుదల చేసే అవకాశం ఉంది. ఎడమ కాలువ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 3374 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కుడికాలువ ద్వారా 500 క్యూసెక్కులను బుధవారం సాయంత్రం నుంచి విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి వరదనీరు ఇలాగే కొనసాగితే సాగర్ డ్యాం గేట్లు ఎత్తి దిగువనకు విడుదల చేసే అవకాశం ఉంది.

ప్రశ్నిస్తే అక్రమ కేసులా? : కెటిఆర్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

విద్యారంగ సమస్యలపైన ప్రశ్నిస్తే విద్యార్థినేతలపై అక్రమ కేసులను నమోదు చేయడం దారుణమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుపట్టారు. బుధవారం హైదరాబాద్ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రశ్నించే విద్యార్థులపై కేసులు పెట్టే కాంగ్రెస్ పార్టీ పోలీస్ రాజకీయం చెల్లదని హెచ్చరించారు. విద్యార్థుల కోసం పోరాటం చేస్తున్న విద్యార్థి విభాగం ప్రతి ఒక్క కార్యకర్తకు మొత్తం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యార్థుల హక్కుల కోసం బిఆర్ఎస్ పోరాడుతుందని తెలిపారు. బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ నివాసంలో విద్యార్థి విభాగం నాయకులను కెటిఆర్ కలిశారు. రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణలో కొనసాగుతున్న అణిచివేత పరిపాలనపై ఎందుకు నోరు మెదపడం లేదు? అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. గాయపడిన విద్యార్థి నాయకుడు, మేడ్చల్ జిల్లా కోఆర్డినేటర్ నర్సింగ్‌తో స్వయంగా కేటీఆర్ ఫోన్లో మాట్లాడారు. మెరుగైన చికిత్స అందేలా చూడాలని నేతలను ఆదేశించారు.

క్యూబా ప్రజలకు అండగా కార్మికవర్గం

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు కార్మికవర్గం అండగా ఉంటుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు చెప్పారు. క్యూబాపై అమెరికా ఆంక్షలు విధించడం దారుణమని విమర్శించారు. కష్టకాలంలో ఉన్న క్యూబాకు ఆర్థికంగా సంఘీభావ నిధిని అందించడం తమ కర్తవ్యమని ప్రతి కార్మికుడు కూడా భావించాలనీ, విరివిగా నిధి ఇవ్వాలని పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రేడ్ యూనియన్ రంగ నాయకుల శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ..క్యూబాపై అమెరికా విధిస్తున్న ఆంక్షలను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి చేసిన 31 తీర్మానాలను అమెరికా తిరస్కరించడాన్ని తప్పుబట్టారు. ఓవైపు క్యూబాను అస్థిరపరిచే ప్రయత్నాలు చేస్తూ మరోవైపు ఉగ్రవాద దేశమనే ముద్ర వేయాలని అమెరికా చూడటం దొంగే దొంగ అన్నట్టుగా ఉందని విమర్శించారు. అమెరికా ఆంక్షలతో క్యూబాలో విద్యుత్ సంక్షోభం నెలకొందనీ, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రపంచ దేశాల నుంచి క్యూబాకు ఆహారపదార్థాలు, ముడిచమురు, నిత్యావసరాలు అందకుండా దిగ్బంధాన్ని ప్రయోగించడం దుర్మార్గమన్నారు. ఆర్థిక, ట్రావెల్, పెట్టుబడులపై ఆంక్షలు విధించడం అన్యాయమని తెలిపారు. అమెరికా ఎన్ని ఇబ్బందులు సృష్టిస్తున్నా అక్కడి ప్రజలు మొక్కవోని ధైర్యంతో ముందుకెళ్లడం గొప్ప పరిణామం అన్నారు. కరోనా కష్టకాలంలో ఆయా దేశాలకు క్యూబన్ డాక్టర్లు, నర్సులు వెళ్లి సేవచేసిన విషయాన్ని గుర్తుచేశారు. అలా చేయడం సోషలిస్టు దేశాలకే సాధ్యమని నొక్కిచెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కరాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేశ్, భూపాల్, ఆర్.సుధాభాస్కర్, ఎస్వీ.రమ, పి.జయలక్ష్మి, కళ్యాణం వెంకటేశ్వర్లు, పుట్టా ఆంజనేయులు, నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల్లో 309 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర వైద్యారోగ్యశాఖ పరిధిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో బోధనా సిబ్బంది కొరత తీర్చేందుకు వరుస క్రమంలో ప్రభుత్వం పదోన్నతులు కల్పిస్తున్నది. ఈ క్రమంలో తాజాగా 33 స్పెషాలిటీ విభాగాల్లో 309 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు కల్పించారు. ఇటీవల 44 మంది ప్రొఫెసర్లకు అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పించిన సంగతి తెలిసిందే. పదోన్నతుల కల్పనను వేగంగా పూర్తి చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించిన నేపథ్యంలో అధికారులు ప్రమోషన్లపై దృష్టి సారించారు. తాజాగా ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పిస్తూ జీవోలు జారీ చేశారు. దీంతో మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత తీరుతుందని భావిస్తున్నారు. త్వరలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు ఇవ్వనున్నారు. ఇటీవల 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతున్నది. మరో 714 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. మెడికల్ కాలేజీల అభివృద్ధి, ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇటీవల నేషనల్ మెడికల్ కమిషన్ ప్రశంసించింది. ఒక్క సీటుకు కూడా కోత పెట్టకుండా, ఒక్క రూపాయి జరిమానా విధించకుండా అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతులు కొనసాగిస్తున్నట్టు ఎన్ఎంసీ ప్రకటించిన విషయం విదితమే.

ప్రభుత్వానికి ధన్యవాదాలు
తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్

అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లకు పదోన్నతులు కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది.

కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించి మోసం చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురేయాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్యే కెటిఆర్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో, కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారిలో టిపిసిసి మెంబర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ అర్షద్ హుస్సేన్, కౌటాల మాజీ ఎంపీపీ బుసార్కర్ విశ్వనాథ్, రత్నం సోమయ్య, తాటినగర్ మాజీ సర్పంచ్ బస్కార్కర్ అశోక్, కౌటాల మాజీ ఎంపిటిసి బారే కుల సంఘం నాయకులు కె.నందయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు పాకాల బిక్షం, గుమ్మల బాలయ్య, ఆదివాసీ నాయకులు ఎన్క శ్రీహరి తదితరులున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..త్వరలోనే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గంలో పర్యటిస్తాననీ, బహిరంగ సభ నిర్వహించుకుందామని హామీనిచ్చారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ..సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి కేవలం బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు.